పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రమాదకరమైన కల్వర్టు

**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 10 :**ఏజెన్సీ ప్రాంతంలో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు కారణంగా కల్వర్టు కొట్టుకుపోయి ప్రమాదకరంగా ఉన్నట్లు జీలుగుమిల్లి జగదాంబ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దేవుడు శ్రీను తెలిపారు .శనివారం వంక వారు గూడెం వాగు పై కలవర్టు పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. ఈ రహదారి గుండా సుమారు 10 గిరిజన గ్రామాలు ప్రజలు నిత్యం రాకపోకలు ఉంటాయని అన్నారు .ట్రాక్టర్లు, ఆటోలు ,ద్విచక్ర వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటాయి. అయితే భారీ వర్షాల కారణంగా కల్వర్టు కొట్టుకుపోయింది .వాహనా దారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కల్వర్టు వద్ద ఆటోలు, ద్విచక్ర వాహనాలు పడి గాయాల పాలు అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ఈ కల్వర్టు గురించి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ఈ సమస్యను పరిష్కరించాలని



నాయకులను అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే పితానికి మంత్రి నిమ్మల పరామర్శ

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు 10:**
ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోదరుడు పితాని సూర్యనారాయణ ఇటీవల మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం కొమ్ముచికాల ఆయన స్వగృహంలో సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. అనంతరం పితాని సత్యనారాయణను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి నిమ్మల వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహం పై దాడి అనైతికం.



**ఉప్పలగుప్తం పెన్ పవర్ ఆగస్టు 10.** విజయవాడ స్వరాజ్ మైదానంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం పై దాడి అనైతిక చర్య అని ఇది దళితుల మనోభావాలను దెబ్బతీసిందని అమలాపురం నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ ఫీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పలగుప్తంలో శనివారం రమణారావు విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడి దేశ ప్రజలను అవమానించడమేనన్నారు.కూటమి ప్రభుత్వ ఆరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలు విద్యుత్ దీపాలు ధ్వంసం చేయడం దారుణం అన్నారు.ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని

-4 లో

# తెలుగు జాతికి, భావితరాలకు మంచి భవిష్యత్తు అందిస్తాం: మంత్రి నిమ్మల

### యలమంచిలి మండలంలో రూ.72 లక్షలతో ఆరు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -10:**తెలుగుజాతికి, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.యలమంచిలి మండలం గంగడపాలెంలో రూ.10 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన, రూ 12 లక్షలతో పుట్ పాత్ బ్రిడ్జి ప్రారంభోత్సవం, మట్లపాలెంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, ఉన్నత పాఠశాలలో మీటింగు హాలుకు రూ 20 లక్షలతో శంకుస్థాపన, నార్ని మెరకలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, వడ్డీ లంకలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు శంకుస్థాపన పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లా డుతూ జగన్ అయిదు ఏళ్ల రాక్షస పాలనలో రాష్ట్రంపై రూ.14 లక్షలు కోట్లు అప్పులు తెచ్చి, పక్కదారి మళ్లించి, ఖజానా ఖాళీ చేశారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ ఐదు ఏళ్లలో ఒక్క డియస్సి లేదని ఒక్క టీచరు పోస్టు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఏడు డియస్సి ఇచ్చి 1 లక్షా 75 వేలు ఉపాధ్యాయులు పోస్టులు ఇచ్చామని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన తొలి సంతకం డీఎస్సీ 16,500 పోస్టులకు మంజూరు చేశామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో లిక్కరు, గనులు, విలువైన భూములు అన్ని అమ్ముకున్నారని, మరలా ప్రభుత్వం ఏర్పడితే అమ్మకోటానికి ఏమీ లేదని ల్యాండు టైటిలింగు తెచ్చి ప్రజలు ప్రైవేటు భూములు కొల్లగొడటానికి ప్లాన్ వేశారన్నారు. మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండు టైటిలింగు యాక్టును ఒక సంతంతో ముఖ్యమంత్రి రద్దు చేసారన్నారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు తెరుస్తున్నామని, నిరుపేదకు కేవలం 15 రూపాయలకు మూడు పూటలు కడుపునిండా భోజనం చేయవచ్చునని తెలిపారు. అత్యవసర సమయంలో నేను అన్నా క్యాంటీన్లో భోజనం చేశానని, మన ఇంటి దగ్గర కన్నా భోజనం బాగుంటుందన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చి 50 రోజులు మాత్రమే అయ్యిందని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. అధిక వర్షాలు వరదలు కారణంగా మన ఇంటి దగ్గరకు వరద రాకుండానే 25 కేజీలు బియ్యం, సరుకులు అందజేశామన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా



పరిష్కరించి, అందరిని కలుపుకుని కలిసి పనిచేసేదే ఎన్డిఏ ప్రభుత్వం అన్నారు. ఆనాడు అధికారం లేకపోయినా గంగడిపాలెంలో వారధి నిర్మాణం కొరకు పార్లమెంటు సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు 10 లక్షల నిధులను అడిగి బ్రిడ్జి నిర్మాణం చేసుకున్నా మని,మత్స్యకారులకు గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలను అందజేశామన్నారు. వరద ప్రాంతాలలో మూగజీవాలు అర్ధాఆకలితో అలమటించ కూడదని ఒక్కొక్క మూగ జీవానికి 25 కేజీలు చొప్పున దాణా అందజేశామన్నారు. సభలు సమావేశాలకు వచ్చినప్పుడు భారీ దండలు, బొకేలు, పూలదండలు వేయవద్దని, వాటి స్థానంలో కూరగాయలు, నిత్యవసర సరుకులు ఇవ్వాలని అవి నిరుపేదలకు అందజేస్తే వారి కుటుంబానికి ఒకరోజు భోజనం సమకూరుతుందని ప్రతి ఒక్కరు మంచి మనసుతో గమనించాలని మంత్రి రామానాయుడు నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు సత్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఈ కె.దుర్గా స్వామినాయుడు, ఏఈ వర్దనపు శ్యాంబాబు, గ్రామ సర్పంచులు మల్లాడి ఉమా మహేశ్వరి, చల్లా వెంకట నాగ లక్ష్మి, వలవల లక్ష్మి, ఆడబాల చిట్టిబాబు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, పెనుమత్స రామభద్రిరాజు, జిల్లెళ్ళ రత్నరాజు,బోణం నాని, బొప్పన హరి కిషోరు, మాత రత్నం రాజు, పీతల శ్రీను వాసు, కడలి గోపాల రావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు నూతన ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలి





కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**కాకినాడ జిల్లా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో లభ్యమవుతున్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం సహాయక సంఘాలు వినూత్న ఆలోచనలతో నూతన వ్యాపార అంశాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు.కాకినాడ జీజీహెచ్ కు ఎదురుగా ఉన్న ప్రగతి భవన్ ను ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సమాఖ్య సమావేశ మందిరాన్ని శనివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.శ్రీరమణి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ ఐ.కాంచనతో కలిసి రీబన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలు, అభిరుచులు దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా నిలదక్కునేందుకు నూతన ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అంశాలపై మహిళలు అవగాహన పెంపొందించుకొని అభివృద్ధి పథంలో పైనించాలన్నారు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, జిల్లా సమాఖ్య సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీపీఎంలు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలి

కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**ఈ నెల 12న నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం నివారించేందుకు గత 2020 ఆగస్టు 15న "నషా ముక్త్ భారత్ అభియాన్" అనే సామూహిక అవగాహనా కార్యక్రమాన్ని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది "వికసిత్ భారత్

-4 లో



## ఉచిత ఇసుక అమలు పై అధికారులతో సమీక్షించిన మంత్రి కొల్లు



**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 10:**
ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీ 2024 విధానాన్ని ఎటువంటి ఫిర్యాదులకు తావు లేకుండా డిమాండ్ -సప్లై కు అను గుణంగా సరఫరా చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా యంత్రాంగానికి సూచించారు శనివారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ అమలు తీరుపై జిల్లా స్థాయి అధికారులుతో మంత్రి
అధ్యక్షతన సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్య మంత్రి
ఇసుక అవసరం ఉన్న సామాన్య ప్రజానీకానికి ఉచితంగా ఇసుకను అందుబా టులో తేవాలనే మంచి ఆశయంతో ఉచిత ఇసుక పాలసీని అమల్లోకి తే చ్చారన్నారు. జూలై 8వ తేదీ నుండి ప్రారంభించిన ఈ ఇసుక పాలసీలో కొన్ని ఇబ్బందులు ఉత్పన్నమయ్యా యని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవస్థ ను బలోపేతం చేయాలని అధికారు లను ఆదేశించారు. గతంలో ఇసుక సరఫరా సక్రమంగా జరగక భవన నిర్మాణ కార్మికులు నానా ఇబ్బం దులు ఎదుర్కొన్నారని దీని ప్రభావం తో 40 రంగాల కార్మికులు రోడ్డున రోడ్డున ఆయా రంగాలను పునర్జీవిం ప చేయడానికి ప్రభుత్వం పునరంకి తమై ఉచిత ఇసుక పాలసీని ప్రభు త్వం ఒక్క పైసా కూడా ఆశించ కుండా అమల్లోకి తెచ్చిందని ఆయన స్పష్టం చేశారు. స్టాక్ పాయింట్లకు ఇసుకను తరలించి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తుంద న్నారు నేరుగా భవన నిర్మాణ యాజమాన్యాలు సచివాలయాలకు వెళ్లి ఇసుకను బుక్ చేసుకుంటే జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా వాహ నాలకు ఎటువంటి వెయిటింగ్కు ఆస్కారం లేకుండా రోజువారి టోకెన్లు జనరేట్ చేస్తూ ఎటువంటి అవక తవకలకు తావు లేకుం డాఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం కిలోమీటర్ వారీగా రవాణా చార్జీలను కూడా నిర్ణయించిందన్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు మూడు మాసాలు ఇసుక తవ్వకాలు నిర్వ హించడం లేదని, ఆ మూడు మాసాలలో ఇసుక డిమాండ్ సప్లై లకు అనుగుణంగా నిల్వలు చేస్తూ సక్రమంగా సరఫరాకు చర్యలు గైకొనాలని మంత్రి సూచించారు. కొన్నిచోట్ల ఇసుక సరఫరాకు సంబంధించి మూడు ఫిర్యాదులు ముఖ్యమంత్రి దృష్టికి వచ్చాయని, ముఖ్యంగా జిల్లా యంత్రాంగం సమన్వయ లోపాలను లేకుండా అధికారులతో బృందాన్ని నియ మించి నిరంతరం పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. అమరావ తిలో ఇసుక పాలసీపై త్వరలో రాష్ట్రస్థాయిలో సమావేశం నిర్వహించి మరోసారి వ్యవస్థ బలోపేతానికై తీసుకోవలసిన చర్యలు గూర్చి సమీక్షించడం జరుగుతుందన్నారు. కోస్తా రెగ్యులేటరీ జోన్ ప్రతిపాదనల కు అనుగుణంగా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా అనుమతులు పొందుతూ గుర్తించిన రీచులలో ఇసుక తవ్వకాలకు అనుమతులు పొందుతూ అదేవిధంగా బోట్స్ మెన్ సొసైటీల ద్వారా ఇసుక తవ్వకాలు నిర్వహించి స్టాక్ యార్డుకు తరలిస్తూ అక్టోబర్ 15 నుండి పూర్తిస్థాయిలో జిల్లాలో 24 రీచ్ లలో ఇసుక తవ్వకాలు నిర్వహించి కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిమాండ్ సప్లై అనుగుణంగా ఇసుకను సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఇసుక అక్రమాలకు తావు లేకుండా అధికార యంత్రాం గం పూర్తి సమన్వయంతో పనిచే యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రమాలు నివారణ చర్యల్లో భాగంగా అవసరమైతే ఒకటి రెండు వాహనాలను సీజ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 35 బోట్స్ మెన్ సొసైటీలు ఉన్నాయని వీరి ఆధ్వర్యంలో సుమారు 256 బోట్స్ ఉన్నాయని వీటికి పూర్తిగా పరిమిషన్లు తీసుకునేందుకు బోట్స్మెన్ సొసైటీలతో సమావేశం నిర్వహించి పర్మిషన్లు పొందే విధివిధానాలపై అవగాహన పెంపొందించడం జరుగుతుం దన్నారు కాకినాడ లో పర్మిషన్లు తీసుకునేందుకు అవకాశం ఉంద న్నారు. జిల్లాలో వివిధ నిర్మాణాల వద్ద నిలువ ఉంచిన చేసిన ఇసుక నిల్వలను గుర్తించి అనుమతులు ఆధారంగా తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఇసుక రవాణా చార్జీలను డాక్టర్ ట్రక్కు 4.5 మెట్రిక్ టన్నులు ఇసుకకు, 6, 10, 12 టైర్ల లారీలకు కిలోమీటర్ల వారీగా జిల్లా రవాణా అధికారి జిల్లా లో లారీ యూనియన్ ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు. సొంత లారీ కలిగి ఉండి మట్టిని తీసు కొనటంకు మాత్రమే అనుమతి ఉందని ఆయన స్పష్టం చేశారు ఇసుక ను

-4 లో

# గత టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లను 90 శాతం పూర్తి చేసింది: మంత్రి నిమ్మల

## లబ్ధిదారులు బ్యాంకు రుణాలకు వెళ్ళవద్దు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -10:** గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు టీడ్కో గృహాలను 90 శాతం పూర్తి చేస్తే తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మిగిలిన పనులు పూర్తి చేసిందేలేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయ సమావేశ హాల్లో శనివారం పట్టణంలో అభివృద్ధి పనులపై సంబంధిత పురపాలక అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, పనులు త్వరితగతంగా జరగడంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. టిడ్కో గృహాలకు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అరబస్త సిమెంట్, రూపాయి పని నోచుకోలేదన్నారు. టిడిపి పూర్తి చేసిన గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసిందన్నారు. ఆ సొమ్ములను జగన్ ప్రభుత్వం మళ్లించు కుందన్నారు. బ్యాంకు రుణాలు పొందని లబ్ధిదారులు 500 మంది వరకు ఉన్నారని వారంతా బ్యాంకుల్లో రుణాలు తీసుకోనవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. మిగిలిన 10 శాతం గృహాలను పూర్తి చేయడంతోపాటు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. పట్టణంలో అసంతృప్తిగా ఉన్న బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం, రామగుండం ఉద్యానవనం, అబ్దుల్ కలాం ఉద్యానవనం, హిందూ స్మశాన వాటిక వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసేలా దృష్టి సారించాలని అధికారులకు సూచించామన్నారు. గత వైసిపి పాలనలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు రూపాయి కూడా వెచ్చించలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, పురపాలక కమిషనర్ బి.విజయ సారథి, డిఇ కె.రాజ్ కుమార్, టిపివో కె.వీరబ్రహ్మం, ఆర్వో ఏ.శ్రీనివాస రాజు,ఏఇలు యం.సాంబ శివుడు, జి.సతీష్, నాయకులు జీవి,పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ధి, బోణం చినబాబు, జక్కంపూడి కుమార్, ధనాని సూర్య ప్రకాష్,మహమ్మద్ జాని, పొట్నూరి శ్రీనివాస్,చినమిల్లి గణపతి రావు, మల్లంపల్లి పకీర్ బాబు, సిడగం సురేంద్ర, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము జమ

**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 10:**దాల్వా ధాన్యం కొనుగోలు చేసిన సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం 660 కోట్లు బకాయి పడింది. దీంతో రైతులు ఆందోళనలు తిరుగుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరామర్శించడానికి వెళ్తున్న రైతులు రైతు సంఘం నాయకులు ధాన్యం సొమ్ము జమ కాలేదని ఆందోళనలో రైతాంగం ఉందని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో ఫోన్లో మాట్లాడారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు 200 కోట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు 300 కోట్లు వివిధ జిల్లాలకు 165 కోట్లు ధాన్యం సొమ్ము సోమవారం బ్యాంకు ఖాతాలో జమవుతుందని చెప్పారు దీంతో కౌలు రైతులు రైతులు, రైతు సంఘం నాయకులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యుటిఎఫ్ 50 వసంతాలు పూర్తి: క్షేమమూర్తి

**ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు**



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -10:**ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యుటిఎఫ్) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో 50 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమని పోడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. క్షేమమూర్తి, కె నాగరాజు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు ఎన్. ఆర్ పేట ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో డి.క్షేమమూర్తి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. వి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. యుటిఎఫ్ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకుని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘం ఎనలేని కృషి చేసిందన్నారు. విద్యార్థుల ప్రగతికి ప్రతి ఏటా ప్రతిభ పాట పరీక్షలు, బహుమతులు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సహాధ్యక్షులు కే. మంజుల, కే. పెద్దిరాజు, కార్యదర్శిలు విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు, సుమారు 50 మంది పాల్గొన్నారు.

# వనమహొత్సవానికి అనువైన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**జిల్లాలో మొక్కలను విరివిగా పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న వనమహొత్సవ కార్యక్రమానికి అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. తొలుత కాకినాడ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, జేఎన్టీయూ గ్రౌండ్, జిల్లా క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అదేవిధంగా కాకినాడ పోర్టు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కాకినాడ పోర్టు ప్రాంతంలో ఏర్పటు చేయనున్న చెక్ పోస్ట్ ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ పరిశీలనలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కేవీఎస్జీ మురళీ కృష్ణ, ర రిజిస్టర్ రవీంద్రనాథ్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, కాకినాడ పోర్ట్ అధికారి కె.ధర్మశాస్త్ర, అటవీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత అందరిది

**పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్**



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాట్ అండ్ ఫ్లడ్ సంస్థ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాల్ నందు కాకినాడ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్ర సింగ్ జాతీయ కన్వీనర్ బోలిశెట్టి సత్య నారాయణ చేపట్టిన కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా జరిగిన సమావేశానికి సంస్థ ప్రత్యేక సలహాదారు పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సంస్థ కో ఆర్డినేటర్ పేసింగి ఆదినారాయణ సమావేశాన్ని నిర్వహించారు. తొలుతగా పర్యావరణ ప్రకృతి జీవ వైవిధ్యంపై వీడియో స్క్రీన్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ జరిగింది. భిన్నత్వం వైవిధ్యంతో కూడుకున్న ప్రకృతి ప్రతిఫలమే మానవ సమాజమని ప్రకృతిని భిన్నత్వంలో గల సమాజాన్ని ఆధునిక నాగరికత అభివృద్ధి పేరిట వినాశనం చేసుకోకుండా పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిమీద వుందని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రధాన విషయాలను చర్చిం చారు. సామర్ల కోట కాకినాడ కెనాల్ ప్రక్షాళన జరగాలని మడ అడవుల విధ్వంసం ఆగాలని ప్రాచీన వారసత్వ సంపద కట్టడాలను పరిరక్షించుకోవాలని వరదలు ముంపు నివారణకు ముందస్తు ప్రణాళిక అవశ్యమని తడి నేలలు ఆక్రమణకు గురికాకుండా చూసు కోవాలని గ్రీనరీ పెంపు దలకు ప్రాధాన్యత వుండాలని గార్బేజ్ డంపింగ్ యార్డ్ ప్రజల నివాసాలకు దూరంగా వ్యవసాయ వినియోగం ప్రజా నివాసం లేని భూముల్లో ఆధునిక ఆదాయ ఉత్పత్తి కేంద్రాలుగా ఏర్పాటు కాబడాలని వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలు పూజించి పర్యావరణ హితం కోరాలని అజెండా అంశాలను అభిప్రాయ వేదికలో కమిటీ ప్రతిని ధులు పేర్కొన్నారు. ప్రతి నెల నిర్దిష్ట సమావేశాన్ని నిర్వహించడం జరుగు తుందని ఆదినారాయ ణ పేర్కొన్నారు. జిల్లా కమిటీ ప్రతినిధులు లక్కరాజు సత్యనారా యణ దూసర్లపూడి రమణరాజు ఎ పి జె విను ఎన్ కిషోర్ కుమార్ చిట్ల కిరణ్ కుమార్ ఆలపాటి శ్రీనివాస్ చిలుకూరి రాం కుమార్ వక్కలంక రామకృష్ణ నందమూరి వీర వెంకట వినోద్ కె మృత్యుంజయరావు చిక్కాల సుబ్రహ్మణ్యం వివియల్ ఎన్ మూర్తి సీమకుర్తి సురేఖ పాల్గొన్నారు. ఎ శ్రీవాణి జి వి రావు జి లోవరాజు మున్నగువారు పర్యవేక్షించారు.

# కొత్తగా వచ్చిన ఎస్సై సత్యనారాయణ

- టిడిపి,జనసేన,పార్టీల నాయకులు కార్యకర్తలు





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.10:**వి.ఆర్.పురం పోలీసు స్టేషన్.కు కొత్తగా వచ్చిన ఎసై సత్యనారాయణ ను మండల టిడిపి నాయకులు జనసేన పార్టీ మండల కమిటీ బృందం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈకార్యమంలోమండల టిడిపి అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,జనసేన అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,కార్యదర్శి బురక కన్నా రావు, జెపిటిసి వాళ్ళ రంగారెడ్డి,మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవల%శీ% రాజేంద్రప్రసాద్,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్,నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు,ఉపాధ్యక్షులు బాగుల అంజిన్ రావు,బూత్ కన్వీనర్ రేవు సింహచలం , విష్ణు,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల, పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమం

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


## డాక్టర్ అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల, పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.ఆంధ్ర రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు విద్యార్థులలో మాదకద్రవ్యాలు , పొగాకు వినియోగానికి సంబంధించి పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మాదక ద్రవ్యాలు, పొగాకు వాడకం వల్ల కలిగే తీవ్ర పరిణామాల గురించి ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల , పొగాకు వ్యతిరేక అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ధూమ పానం,మధ్యపానం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యభారత నిర్మాణానికై కృషి చేయాలని, సరైన ప్రణాళికతో లక్ష్యసాధనలో విద్యార్థులు విజయపథంలో దూసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ధూమపానం ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా శరీరమంతా ప్రభావితం చేస్తుందని, పొగాకు ఉత్పత్తులు చుట్ట, ఖైని వంటివి తీసుకోవటం వలన నోటికేన్సర్ సంభవించే అవకాశాలు ఉన్నాయని అన్నారు.రోజువారీ జీవితంలో ధూమపానం వల్ల కలిగే వినాశకరమైన ప్రభావాల గురించి వివరించారు.పొగాకు ఉత్పత్తులకు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరారు.విద్యార్థులు ఈవిషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫోస్టర్-మేకింగ్,

క్యాప్షన్ , స్లోగన్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలను,జ్ఞాపికలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ,ఇన్చార్జ్ ఎన్. మూర్తి, ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, ఎల్ దివాకరరావు, గౌరీ ప్రియ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# చిరంజీవిని కలిసిన పంతం



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 10 :**మాజీ కేంద్ర మంత్రివర్యులు, పద్మ విభూషణ్ కొణిదెల చిరంజీవిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ,ఆయన తనయుడు పంతం సందీప్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజక వర్గం నుండి జనసేన పార్టీ తరపున అత్యధిక మెజారిటీతో గెలుపొందినందుకు మెగాస్టార్ చిరంజీవి వారికి అభినందనలు తెలియజేశారు.

# అల్లవరంలో కూటమి రగడ

**జనసేన నాయకులు అలక**



**అల్లవరం,పెన్ పవర్,ఆగస్టు 10:**:అల్లవరం లో జనసేన నాయకులను అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పట్టించుకోవడంలేదని గోడి తిప్ప సర్పంచ్ చిట్టినీడి శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచ్ ఇంటి వద్ద పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ఆనందరావు వైఖరి పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, జనసేన పార్టీ నాయకులను పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా అవమాన పరచడం జరుగుతుందని అన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే నని ,టీడీపీ పార్టీ వాళ్ళకే ప్రాధాన్యత ఇస్తున్నారని, కనీసం జనసేన నుండి మాకు ఏ విధమైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పార్టీ ఎమ్మెల్యే వైఖరి, నాయకులు వైఖరి ఇలాగే కొనసాగితే పార్టీ కి కూడా రాజీనామా చేయడానికయినా సిద్ధం గా ఉన్నామని గోడితిప్ప సర్పంచ్ చిట్టీనీడి శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు.తమకు పవన్ కళ్యాణ్ అంటే మొదటి నుండి మాకు అభిమానం అని సర్పంచ్ తెలిపారు.జనసేన పార్టీ లో ఏకగ్రీవం గా నగ్గిన మాకు టిడిపిలో గుర్తింపు లేదని టీడీపీ నుండి జనసేన పార్టీ నుండి ఎవరు స్పందించక పోతే ,గుర్తించకపోతే జనసేన పార్టీ కి రాజీనామా చేస్తాం అని అన్నారు.ఇదంతా పథకం ప్రకారమే మమ్మల్ని టీడీపీ వాళ్ళు ఇలా వేదిస్తున్నారు అని అన్నారు రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన తరవాత కూడా కూటమి సపోర్ట్ లేకుండా నగ్గినట్టు ఎమ్మెల్యే మమ్మల్ని వేదిస్తున్నారని.. జనసేన సపోర్ట్ లేకుండా నగ్గినట్టుఅయన తీరు ఉందని అన్నారు....డిప్యూటీ సీఎం జనసేన పార్టీ నాయకుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని, గ్రామ స్థాయి నాయకత్వానికి ఎటువంటి గుర్తింపు లేదని తెలిపారు.

జనసేన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయినా నాకే గుర్తింపు లేనపుడు ఇంక సామాన్య జనసేన కార్యకర్తల పరిస్థితి ఏమిటి అని ఆవేదన వ్యక్తం చేశారు.పశువులు కి దాన పంపిణీ కార్యక్రమానికి కూడా టీడీపీ నాయకులు తమన ఆహ్వానించలేదని ఆందోళన వ్యక్తం చేశారు...

# నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టాలి

- 3 పేజి తరువాయి

కా మంత్రా – భారత్ హెూ నషే సే స్వతంత్ రా” థీమ్ తో చేపట్టడం జరుగుతోందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆగస్టు 12న ఉదయం 9 గంటలకు దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిషేదంపై ప్రతిజ్ఞ చేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్య సంస్థలు, ఇతర ప్రజా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవుతాయని ఆయన తెలిపారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు సంబంధిత అధికారులు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యకలాపాలను, మారథాన్‌లు, వాకథాన్‌లు వంటి క్రీడా టోర్నమెంట్లను నిర్వహించాలని, ప్రతి పాఠశాల/కాలేజీ ప్రాంగణంలో ఒక మొక్క నాటడం, దానిని నషా ముక్త్ భారత్ అభియాన్‌కి అంకితం చేయడం వంటి అంశాలను చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు తదితర అన్ని వర్గాలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# ఉచిత ఇసుక అమలు పై అధికారులతో సమీక్షించిన మంత్రి కొల్లు

- 3 పేజి తరువాయి

పారదర్శకంగా అరఫరా చేసేందుకై సంబంధిత అధికారులతో బృందాలను నియమించి నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ వర్షాకాలం మూడు నెలలు ఇసుక తవ్వకాలు జరగని సమయంలో డిమాండ్ సప్లై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు రెగ్యులర్ పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇసుక బుకింగ్ టోకెన్ల జారీ వంటి అంశాలతో పాటు వెయిటింగుకు ఆస్కారం లేకుండా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు ఏ ఆనందరావు పి గన్నవరం



శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్, జిల్లా ఎస్పీ బి కృష్ణారావు గనుల శాఖ జాయింట్ డైరెక్టర్ రవీంద్ర, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పై దాడి అనైతికం.

- 3 పేజి తరువాయి

డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాజీ సిఎం వైఎస్ జగన్ ఒక చారిత్రక ఘట్టానికి ఆద్యుడిగా నిలిచారని ఇది సహించలేక ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. భావితరాలకు స్ఫూర్తిగా దిక్సూచిగా పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే కుట్రలో భాగంగా ఈ దాడి జరిగిందన్న అనుమానాలు దళితుల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం స్పందించి ఘటనపై విచారణ జరిపించడమే కాకుండా బాధ్యులను అరెస్టు చేయాలని కేంద్ర బలగాలతో అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలని రమణారావు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రమణారావు వెంట నాయకులు పినిపే జయరాజు, నేలపూడి సుగంధ కుమార్, నేరేడుమిల్లి శ్రీను, గంటా లక్ష్మీప్రసాద్, పరమట రాజేష్, కుంచే అర్జున్, నడింపల్లి సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

## అనపర్తిలో దంత సమస్యల గుర్తింపు సర్వే...



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 10.** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చొరవతో రాజానగరం జిఎస్ఎల్ దంత కళాశాల ఆధ్వర్యంలో అనపర్తి లో ఇంటింటికి దంత సమస్యల గుర్తింపు కార్యక్రమాన్ని దంత వైద్యులు చేపట్టారు.
కళాశాలకు చెందిన 40మంది దంత వైద్యులు అనపర్తి మండలంలో ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి వెళ్లి దంత సమస్యలు గుర్తించనున్నారు.
ఈ కార్యక్రమాన్ని అనపర్తి గ్రామంలో శనివారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిఎస్ఎల్ దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ గంట సునీల్ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు ఐడిఏ నేషనల్ వరల్డ్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో పిక్ ఎన్ డ్రాప్ పేరుతో జిఎస్ఎల్ కళాశాల వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.
నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ముందుగా ఇంటింటికి వెళ్లి దంత సమస్యలు ఉన్నవారిని గుర్తిస్తారు.
అనంతరం మెగా దంత వైద్య శిబిరం నిర్వహించి దంత సమస్యల ఆధారంగా వారికి ఉచిత చికిత్సను అందించనున్నారు.
25వేల విలువచేసే దంతాల కూడా ఉచితంగా అమర్చనున్నారు. ముందుగా అనపర్తిలో వైద్యుల బృందం 8 విభాగాలుగా గ్రామం మొత్తం పర్యటించి దంత సమస్యలు ఉన్నవారి వివరాలను నమోదు చేయనున్నారు. అనపర్తిలో ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కూటమి నాయకులు కార్యకర్తలు వైద్యులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## గోతులు పూడ్చండి

అధికారులను ఆదేశించిన ఎంఎల్ఏ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 10:** తాడేపల్లిగూడెం, తణుకు రోడ్డులో తీవ్ర వర్షాలతో గోతులమయమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఓవర్ బ్రిడ్జి నుంచి ప్రత్తిపాడు వరకు అధ్వానంగా మారిన రహదారులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్ అండ్ బి, పలు శాఖల అధికారులు ఉన్నారు. ఇప్పటికే ఈ రోడ్లు టెండర్లు దశకు చేరుకున్నాయని,
వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రోడ్లు వేయలేదని, అతి త్వరలోనే ఈ రోడ్డును శాశ్వతంగా ఏర్పాటు చేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గుంతలను పూడ్చాలని అధికారులను ఆయన ఆదేశించారు. గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాల పాలవుతున్న నేపథ్యంలో వెనువెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం నుండి జువ్వలపాలెం ప్రత్తిపాడు అలంపురం వరకు ఆయన రోడ్లను పరిశీలించారు.

## యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- యుటిఎఫ్ యుటిఎఫ్ ఎగరవేసి రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతి బాస్





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 10:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో యుటిఎఫ్ 51వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులైన అప్పారి వెంకటస్వామి, చెన్నుపాటి లక్ష్మయ్య ,వత్సవాయి సూర్యనారాయణ రాజు గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబస్ పతాకాని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల కాలంలో యుటిఎఫ్ చేసిన సేవలను కొనియాడారు. సంఘం సాధించి పెట్టిన రీ గ్రూపింగ్ స్కేల్స్ గురించి, కౌన్సిలింగ్ విధానం గురించి ,అప్రెంటిస్ రద్దు తదితర విషయాలను అందరికీ వివరించారు. సమరశీల ,ఐక్య పోరాటాల ద్వారా ఉపాధ్యాయులకు సౌకర్యాలు కల్పించడంలో యుటిఎఫ్ ముందుందని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు టిఎఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు ప్రసాద్, అధ్యక్షులు టి. రామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి , సిహెచ్ సుధాకర్ బాబు సహాధ్యక్షురాలు డిడి లక్ష్మీదేవి ఉపాధ్యాయులు ,దుర్గ,వాసుకి, శ్యామ్, కడలి ప్రసాద్ కొండేపూడి ప్రసాద్, కారింకి ప్రసాద్, మోహన్ రావు ,కారింకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు కూటమి అండ





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 10:** అణగారిన వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక బివిఆర్ కళా కేంద్రంలో శనివారం రాత్రి సింగం బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుని గిరిజనులు ఎస్సీలు రాజ్యాధికారం దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. కులం పేరుతో కొందరు స్వార్ధపరులు చేసే పనుల వల్ల అణగారిన వర్గాల్లో వెలుగు దూరమవుతుందని ఎస్సీ ఎస్టీల కోసం రచించిన చట్టాలు నిర్వీర్యం చేసే దిశగా వారి ప్రవర్తన ఉంటుందన్నారు. నేడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేసే దిశగా పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం ఆయన రచించిన ఓ కవితను చదివి వినిపించారు. బిజెపి తాడేపల్లిగూడెం కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అత్యున్నత స్థాయి పదవిని ఎస్టీలకు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెందుతుందని ఆదివాసీల కోసం కేటాయించిన చట్టాలను గౌరవించి వారి అభ్యున్నతికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. ముందుగా గిరిజనుల సంప్రదాయం నృత్యాలతో పట్టణంలో ర్యాలీ ఆకట్టుకుంది. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొండారెడ్డ నరహరి వరప్రసాద,
దెందులూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ఘంటసాల వెంకటలక్ష్మి, గిరిజన అవార్డు గ్రహీత సింగం పట్టాభి, ఏపీ ఎస్టీ సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం సత్యనారాయణ, అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘ జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు కైలా శివ సత్యనారాయణ, ఏపీ ఎస్సీ ఎస్టీ గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగం సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు సింగం రుద్రయ్య తదితరులు మాట్లాడారు.

## ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శిగా రాజు, హరీష్





**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఆగష్టు 10:**కార్మికోద్యమాన్ని పటిష్టం చేసి విస్తరింప చేయాలని ఎ.ఐ.టి.యు.సి. తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.
సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ అధ్యక్షత వహించారు.
ఏరియా కమిటీకి అనుబంధంగా ఉన్న పన్నెండు కార్మికసంఘాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. గత మూడేళ్లుగా నిర్వహించిన కార్యకలాపాలను సమావేశంలో సమీక్షించారు. కార్మికుల సమస్యలపై, భవిష్యత్ కార్యక్రమాలపై పలువురు సభ్యులు మాట్లాడారు.
ఈ సందర్భంగా ఏరియా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా డి.సోమసుందర్ , అధ్యక్షునిగా ఓ.వి. రాజు, ఉపాధ్యక్షులుగా పడాల శ్రీనివాస్, తాడికొండ శ్రీనివాసరావు, మేళం నాగరాజు , కార్యదర్శిగా మండలపర్తి హరీష్, సంయుక్త కార్యదర్శిగా కళింగ లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కే.లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా తాడేపల్లి వెంకటేష్, ఆకుల కాటమరాజు, కోశాధికారిగా కొడమంచిలి చంద్రరావు ఎన్నికయ్యారు. మరో 25 మంది సభ్యులతో ఏరియా కౌన్సిల్ ఏర్పడింది.
సెప్టెంబర్ మొదటివారంలో విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న ఎఐటియుసి జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా ఒకటో తేదీ జరగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

## విద్యార్థుల రాకతో నిట్ లో సందడి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 10:**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు తరలివస్తుండటంతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. బీటెక్ లో ఎనిమిది కోర్సులకు 480 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులతోను, మిగిలిన వాటిని ఇతర రాష్ట్రాల విద్యార్థులతోను జోసా, సి-సాబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇటీవల 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన కౌన్సిలింగ్ లో 480 సీట్లకు ఎంపిక పూర్తయ్యాయి. సీటు పొందిన విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో ప్రాంగణానికొచ్చి తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకోవటంతో పాటు ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందుతున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 14వ తేదీ వరకు జరగనుంది. రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సెంటర్ ఇంఛార్జిగా డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య, డిప్యూటీ సెంటర్ ఇంచార్జ లుగా ఆచార్యులు డాక్టర్ తపస్ పరమానిక్, డాక్టర్ రాముడు మాచవరపు వ్యవహరించారు. ప్రథమ సంవంత్సరం లో సీట్లు పొందిన విద్యార్థులందరికీ ఈ నెల 16న పరిచయ కార్యక్రమం నిర్వహించను న్నారు. శనివారం 54 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.

## రోడ్ల అభివృద్ధి ప్రభుత్వం బాధ్యతే..



**అమలాపురం టౌన్, పెన్ పవర్, ఆగష్టు 10:**సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే సమాచార, రవాణా వ్యవస్థను అభివృద్ధి పరచడం ప్రభుత్వం యొక్క బాధ్యతే నని, పి పి పి మోడల్ లో రోడ్లను అభివృద్ధి చేసి టోల్ గేట్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాజోలు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుమర్తి భూషణం అన్నారు.గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేయగా,ప్రస్తుత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాల పేరుతో ప్రజలపై భారం మోపాలని చూస్తుంది.రవాణా చార్జీలు పెరిగినట్లయితే అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.అది సామాన్యుల జీవితాలపై పెను ప్రభావాన్ని చూపుతుందని ఆయన అన్నారు.ఒక పక్క వాహన రిజిస్ట్రేషన్ సమయంలో లైఫ్ టాక్స్, పెట్రోల్, డీజిల్ పై రోడ్ టాక్స్ వసూలు చేస్తూ టోల్ రూపంలో కూడా రవాణా రంగంపై భారం మోపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఒక పక్క జాతీయ రహదారులుపై ఉన్న టోల్ గేట్ లతో రవాణా రంగం సంక్షోభంలో ఉండగా చేయూత అందించాల్సిన పరిస్థితులలో రాష్ట్ర రహదారులపై కూడా టోల్ గేట్లు ఏర్పాటు చేసి మరింత భారం మోపడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు.

## పంచాయతీ వార్డుసభ్యుడు మృతి



**కరప, పెన్ పవర్, ఆగష్టు 10:** మండలం అరట్లకట్ట గ్రామపంచాయతీ పరిధిలోని 6వ వార్డుసభ్యుడు మేడిశెట్టి గన్నియ్య (72) అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. గన్నియ్యకు భార్య, ఒకకుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పిల్లలు ఇద్దరికీ వివాహమైంది. అందరితో కలుపుకోలు తనంగా మాట్లాడేవారని, 6వ వార్డు సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి సహకరించేవారని, ఆయన మృతి తీరని లోటని గ్రామసర్పంచ్ గోపి సత్యవేణి, గ్రామకార్యదర్శి వి.సునీల్, పంచాయతీ వార్డు సభ్యులు సంతాపం తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన. :: బండారు

నిరుద్యోగ యువత జాబ్ మేళాను ఉపయోగించుకోండి.






**రావుల పాలెం పెన్ పవర్ ఆగస్టు 10:** రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థలు ప్రాంగణం లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, వికాస ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బండారు సత్యానంద రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కార్యాలయం నందు వివిధ కంపెనీ లకు సంబంధించి పోస్టులు వివరా లను తెలుపుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 28 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని కావున నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగులు తమ కాళ్లపై తాము నిలబడి జీవించాలని ఆయన సూచించారు.నేరుగా విద్యార్హత ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకా శాలను చేజిక్కించుకోవాలని ఆయన తెలిపారు. వికాస మేనేజర్ జి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ఆదేశాల మేరకు ఈ జాబ్ మేళాను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంద న్నారు. నిరుద్యోగ యువత అందరూ ఉదయం 9 గంటలనుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని , సుమారు 2025 ఖాళీలను భర్తీ చేసేందుకు వీలుగా ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణాల రామకృష్ణ, దండంగి మమతా రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ అమలాపురం డిపో కండక్టర్ నిజాయితీ

బస్టాండ్ లో దొరికిన గొలుసు ను ప్రయాణికుడికి అందజేత



**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగస్టు,10:**ఈనెల 9 వ తేదీన కాజులూరు కి చెందిన మాచవరపు కృష్ణ వారి కుటుంబంతో కలిసి పాలకొల్లు వెళ్ళు నిమిత్తం అమలాపురం బస్ స్టాండుకి వచ్చినపుడు వారి సుమారు 2 కాసుల బంగారపు గొలుసు పోగొట్టుకొన్నారు. ఆ గొలుసు అమలాపురం డిపో కండక్టర్ పి.నారాయణ రావు నకు దొరకగా ఆయన ఆ గొలుసును డిపో అధికారులకు అప్పజెప్పారు. గొలుసును పోగొట్టుకున్న ప్రయాణికుడు అమలాపురం బస్ స్టాండులోని విచారణ కేంద్రం వద్ద సంప్రదించగా శనివారం సదరు గొలుసును సెక్యూరిటీ వారి సమక్షంలో పి.నారాయణ రావు కి కండక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ విషయమై అమలాపురం డిపో మేనజర్ మూర్తి ను, కండక్టర్ పి.నారాయణ రావు ని పలువురు అభినందించారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 10 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవి, భూదేవి సమేత శృంగార వల్లభ స్వామి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పద్దెనిమిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,07,640, అన్నదాన విరాళాల ద్వారా రూ. 55,023, కేశ ఖండన ద్వారా రూ. 9,840 తులాభారం ద్వారా రూ. 700, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 23,475, మొత్తం రూ. 2,97,678 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు ఐదు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మకు చాగంటి దంపతుల పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 10 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకోగా వేద పండితుల బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చేబ్రోలు రామ్మోహనరావు వారికి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు.


## కరిబండి విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ డే వేడుకలు






**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 10:** ఇంటర్ మీడియేట్ చదివే వయసులో తీసుకునే నిర్ణయాలే ప్రతి విద్యార్థికి తమ జీవిత గమ్యాన్ని నిర్ణయించే సమయమని కరిబండి విద్యాసంస్థల జూనిర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మురళి అన్నారు. తాళ్లపూడిలోని కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎస్.జి.ఆర్ అండ్ ఎస్.ఎస్.కే ఇంటర్ కళాశాల విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదటి సంవత్సరం విద్యార్థులకు సెకండ్ ఇయర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాన్స్ తదితర కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి.మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం.సత్యనారాయణ, రాజేష్, రాఘవేంద్ర, అమరేంద్ర, గీత, జ్యోతి, అరుణ సాయి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




**కరప:, పెన్ పవర్, ఆగస్టు 10:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో శనివారం యుటీఎఫ్ (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘనాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు యుటీఎఫ్ పతాకావిష్కరణ చేసి, మాట్లాడుతూ తమ సంఘం 1974లో ఏర్పడిందని అప్పటినుంచి 50 ఏళ్లుగా విద్యారంగాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ముందుగా స్పందించి, చిత్తశుద్ధితో పనిచేసేది తమ సంఘమేనన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్పందించి 117 జీఓను తక్షణమే రద్దుచేసి ప్రాధమిక పాఠశాలలకు జీవం పోయాలన్నారు. సీపీఎస్ రద్దుచేయాలని సంఘం నాయకులు కోరారు. ఉదయం నడకుదురులోని జనావళి వృద్ధుల అనాధాశ్రమానికెళ్లి అక్కడివృద్ధులకు అల్పాహారం, పాలు, పండ్లు, బిస్కట్స్ అందజేశారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.రాజబాబు, మహ్మద్ అలీం. టి. రామకృష్ణ, మండల యుటీఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు బి.శ్రీనివాసరావు, ఎం. వెంకటరమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేయాలి



**కరప, పెన్ పవర్, ఆగస్టు 10:** ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆదివారం నుంచి ఈనెల 13వ తేదీవరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆ కార్యక్రమ ఇన్చార్జ్ సలాది అనిల్ కోరారు. మండలం నడకుదురులో శనివారం జరిగిన మండల బీజేపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12, 13,14 తేదీలలో యుద్ధస్మారకాలను సందర్శించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలన్నారు. 14న దేశవిభజన జరిగిన నేపథ్యంలో మౌనప్రదర్శన నిర్వహించి జాతీయ పండగ నిర్వహించాలన్నారు. జాతీయ పతాకంతో సెల్ఫీ తీసుకుని, దానిని హర్ తిరంగాకామ్ వెబ్ సైట్ లో పోస్టు చేయాలన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల బీజేపీ అధ్యక్షుడు రెడ్డి రమణేశ్వర్ మాట్లాడుతూ మండల పరిధిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీనాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు. బీజేపీ జిల్లా కోశాధికారి చోడి రమేష్ బాబు, మీడియాప్రతినిధి తుమ్మలపల్లి నారాయణరావు, కోకన్వీనర్ ఘంటసాల గోవిందరాజులు, జిల్లా కార్యదర్శులు కాళ్ల ధనరాజు, పైడా రవీంద్ర, కె.చినఅప్పాజీ, గరగ ఫకీర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామ స్వరాలతో మారుమోగిన వాడపల్లి క్షేత్రం



వేకువజాము నుండి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 10 :** కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వాడపల్లి చందన వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి కొలువై ఉన్న స్వయంభు పుణ్యక్షేత్రం,ఈ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివస్తున్నారు. శనివారం తెల్లవారుజామున ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మి హోమం, అలంకరణోత్సవం సుప్రభాత సేవ ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు, స్వామివారి మొదటి హారతితో భక్తులకు స్వామివారి దర్శనం భాగ్యం కల్పించారు.

దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయ ప్రాంగణానికి చేరుకుని శనివారం వేకువ జామునే గౌతమీ గోదావరిలో నదిలో తల స్నాలను ఆచరించి స్వామి వారి తలనీలాలు సమర్పించే భక్తులుతమ మొక్కుబడును తీర్చుకుంటున్నారు.స్నాలను ఆచరించిన భక్తులు సంప్రదాయమైన దుస్తులతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వామివారి దర్శన భాగ్యం పొందుతున్నారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించి అన్నదానాన్ని స్వీకరించారు. శనివారం ఒక రోజే స్వామి వారి ఆదాయం 32,48,304 రూ విరాళంగా వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ బి కిషోర్ కుమార్ తెలిపారు.

## నిబద్ధతగల వైసిపి కార్యకర్త గుడెల్లి భాగ్యం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 10 :** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన వైసిపి వ్యవస్థాపక మహిళా కార్యకర్త, పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన గుడెల్లి భాగ్యం మృతి పార్టీకి తీరనిలోటని మండల వైసిపి కన్వీనర్ సందా ప్రసాద్ అన్నారు.. కొన్నిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతిచెందిన గుడెల్లి భాగ్యం కుటుంబాన్నీ శనివారం వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించి ఆ కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు.ఈ పార్టీ కోసం శ్రమించిన ఆమె కుటుంబానికి బియ్యం,నగదును ఆమె భర్త గుడెల్లి చంద్రరావు కి అందచేశారు.మీ కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందని ఏ అవసరం వచ్చినా మీకు సహాయంగా ఉంటామని వారు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కోర్స పోసమ్మ,సీనియర్ నాయకులు బొదా శ్రీనివాసరెడ్డి, బూరుగు ప్రేమ్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు కక్కిరాల చక్రి,కొప్పుల సత్యనారాయణ,,చిట్టిబొమ్మ శ్రీను,కుసుమ వెంకట్,కొప్పుల ప్రసాద్,గంగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ చారిటబుల్ ట్రస్ట్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు



**అమలాపురం టౌన్ , పెన్ పవర్, ఆగష్టు 10:** అయినవిల్లి మండలం తొత్తరముడి కీ చెందిన బ్లెస్సి నిర్మల్ చారటబుల్ ట్రస్ట్ పరలోక అగ్ని అపొస్తలిక్ మినిస్ట్రీ పౌండర్ చైర్మన్ పాస్టర్.ఏన్.పాల్ పేదలకు చేసిన మంచి కార్యక్రమాలను గుర్తుంచి ఫిలాంత్రోఫిక్ సోసైటీ ఆధ్వర్యంలో ఇండియన్ ఐకాన్ 2024 అవార్డు అందజేశారు.రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందులు దుర్గేష్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బాబు చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. రాజమండ్రి ధర్మం చర కమ్యూనిటీ హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలో అవార్డును పాల్ అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాబోయే రోజులలో పాల్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మంత్రి రవీంద్రబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించే వారికి ప్రభుత్వం నుండి సహాయం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు అద్దంకి రాజా, థామస్, బ్లెస్సి, దినేష్ తేజ, రేవలేషన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 10:** పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. దేవుని సేవే ప్రధానంగా నిర్వహించే ఎల్ ఎల్ ఎం మందిర నిర్వాహకులు సేవలందిం చడం మానవసేవే మాధవ సేవ అని నిరూపిస్తున్నా రని తెలిపారు. తాడేపల్లి గూడెంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాని ఆయన ప్రారంభించారు. గతంలో కూడా జయ బాబు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని చెప్పారు. జయ బాబుని స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది పేద ప్రజల సేవలందించేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం పోలవరం నియోజకవర్గం లోని వేలేరుపాడు మండలంలో వరద బాధితుల సహాయార్థం తాడేపల్లిగూడెం కి చెందిన ఆత్మబంధువుల సేవా సంఘం ఆధ్వర్యంలో సేకరించిన వస్తువులను బాధితులకు అందించే వాహనాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఏ ప్రాంతం వారైనా ఆపదలో ఉంటే మనం ఆదరించాలని సూచించారు. ఆపన్నులను ఆదుకోవడం మన ధర్మం గా భావించి ఆత్మబంధువుల సేవా సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పోలవరం నియోజకవర్గంలోని వేలేరుపాడు మండలంలో వరద బాధితుల సహాయార్థం తాడేపల్లిగూడెం కి చెందిన ఆత్మబంధువుల సేవా సంఘం ఆధ్వర్యంలో సేకరించిన వస్తువులను బాధితులకు అందించే వాహనాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఏ ప్రాంతం వారైనా ఆపదలో ఉంటే మనం ఆదరించాలని సూచించారు.

## మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగష్టు 10:** ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో మహేష్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ్, నాయకులు రాసకొండ సతీష్ గౌడ పాల్గొని భారీ కేకులు కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ ఇండస్ట్రీలోనే సూపర్ స్టార్ గా ఎదుగుతూ నిత్యజీవితంలో మానవత్వాన్ని సాటుకుంటూ ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచే హీరోగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్న హీరో పదికాలాలు జీవిస్తూ పది మందికి జీవితాలను ఇవ్వాలని కోరుకుంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల మహేష్ బాబు ఫ్యాన్స్. వంక రామకృష్ణ గౌడ్ ఏముల సూరిబాబు గౌడ్ పెద్ద ఎత్తున అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## దర్శిలో వధూవరులను ఆశీర్వదిస్తున్న నల్లమిల్లి..



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 10.**రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. శనివారం నియోజకవర్గం దర్శిలో పి టి ఎస్ ఫంక్షన్ హాల్ లో హాజరైన రామకృష్ణారెడ్డి వధువు రచనారెడ్డి, వరుడు సాయి పణీ%శీ%ద్ర రెడ్డి లను ఆశీర్వదించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీబాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, దూళిపాళ నరేంద్ర,జ్యోతుల నెహ్రూ,మాజీ ఎంపీలు కొనకళ్ళ నారాయణ, కనకమేడల రవీంద్ర, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు,తెలుగు రైతు కమిటీ సభ్యులు.

## మలేరియా డెంగ్యూ పరిశుభ్రత పై అవగాహన



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగష్టు10:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు చింతూరు ఐ.టి.డి.ఎ.పిఓ ఆదేశాల ప్రకారం డి.ఎం.హెచ్.ఒ డి. ఆర్.పుల్లయ్య,పరివేక్షణలో డాక్టర్ అనిల్ కుమార్, ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కళాకారులు వి.యస్.ఆర్.రూరల్ మీడియా కళాజాత బృందం ఆరోగ్య సమస్యలపై మండలంలోని పెద్దమటపలి, రేఖపల్లి,వి.ఆర్.పురం కాలనీ,గ్రామాలలో శనివారం

మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్య,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తి గత శుభ్రత,చికెల్ సెల్ ఎనిమియా వ్యాధులు గురించి వాటి యొక్క లక్షణాలు గురించి, నివారణ గూర్చి,పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.చికెల్ సెల్ అనేది అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 40 సంవత్సరాలు వారు ఈ టెస్టు అనేది పి.హెచ్.సిలో లేదా హెచ్,డబల్.యుసి,లో ఆశాలు ఏ.ఎన్.యం,లు యంఎల్.హెచ్.పి.లు హెల్త్ అసిస్టెంట్స్ లు చేస్తారు.రేఖపల్లి పి.హెచ్.సి.లో గిరిజన ప్రజలుకు గత రెండు నెలలు క్రితం చేశారు.మిగిలిన వీరికి కూడా చేస్తారు చేసిన వీరిలో ట్రయట్ కేసులు 214 మంది ఉన్నారు.అలాగే పాజిటివ్ కేసులు రెండు

ఉన్నాయి.ఇవి వంశం పర్యగా వచ్చే వ్యాధులు ఎవరు భయపడనవసరం లేదని,డాక్టర్,అనిల్ కుమార్, తెలిపారు.ఈ కార్యమంలో వి.ఆర్.పురం ఎసై సత్యనారాయణ,కళాజాతవారు,
శ్రీనివాస్ హెల్త్ సిబ్బంది.భద్రకాళి,పున్నమ్మ, ఏ.ఎన్.ఎం.లు బూబామ్మ,పార్వతి,చంద్రమ్మ, శ్రీనివాస్, ఎం.ఎల్.హెచ్.పి.లు పోచమ్మ మంగ ఆశాలు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం - జ్యోతుల లక్ష్మీదేవి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 10 :** జగ్గంపేట నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని అమ్మవార్లకు మొక్కు తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా శనివారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో పలు ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు చీర మరియు సారె సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు స్వగృహంలో లక్ష్మీదేవి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో తన మావయ్య జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యేగా గెలిపించిన సందర్భంగా తాను ఎన్నికల్లో మొక్కుకున్న మొక్కులు చెల్లించుకుంటున్నానన్నారు. ఇప్పటికే గోకవరం, గండేపల్లి మండలాల్లో ఆలయాలను సందర్శించానని జగ్గంపేట మండల గ్రామాల్లో ఆలయాలను దర్శించుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ పతాకావిష్కరణ



**రంగంపేట, పెన్ పవర్, ఆగస్ట్ 10:**ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎం.విజయ గౌరీ అన్నారు.యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం రంగంపేటలో అసోసియేట్ అధ్యక్షురాలు ఎం.విజయ గౌరీ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.రూపాస్ ప్రభుత్వ విద్యారంగానికి చేసిన కృషిని,పోరాటాలను,విజయాలను గుర్తు చేశారు.ఉపాధ్యాయుల హక్కుల కోసం యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఐ.విజయ్ బాబు, గౌరవ అధ్యక్షుడు జి. వెంకటేశ్వరరావు,అసోసియేట్ అధ్యక్షుడు సిహెచ్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగురవేయాలి

- బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు పోతురాజు దొర



**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 10:** రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటి వద్ద జాతీయ జెండా ఎగురవేయాలని బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు సారపు పోతురాజు దొర పిలుపునిచ్చారు. శనివారం

మండల కమిటీ అధ్యక్షులు సారపు పోతురాజు దొర ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి వద్ద స్వతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా ఎగర వెయ్యాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యచరణ విజయవంతం చేయాలని కోరారు.మండల ప్రజలందరికీ ఈ విషయాన్ని సాటి చెప్పే కార్యక్రమం చేపడుతున్నట్టు అందరూ కలిసి చేపట్టాలని పిలుపునిచ్చారు. మండల ప్రజలందరూ కులమత బేధాలు లేకుండా పార్టీల కతీతంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడశెట్టి సూర్యచంద్ర జిల్లా ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్ల దొర, మండల ఉపాధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, కిషన్ మోర్చా అధ్యక్షులు సారపు వెంకన్న, బీజేవైఎం కార్యదర్శి కట్రం వెంకన్న దొర, పొడుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో నీటి పరీక్షలు లేవా ?

**రంగంపేట,పెన్ పవర్, ఆగస్ట్ 10:** మేజర్ పంచాయితీ మండల కేంద్రమైన రంగంపేటలో నీటి శుద్ధి ప్లాంట్లలో పరీక్ష నిర్వహించే వారు లేరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని ప్రతి సచివాలయానికి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉన్నారు .ఆ గ్రామానికి చెందిన మంచి నీటి శుద్ధి ప్లాంట్లలో నీటిని తీసుకుని పరీక్షలు నిర్వహించి తాగడానికి అణువుగా ఉన్నాయా లేదా అని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతారు. ఇటీవల కాలంలో అన్ని సచివాలయాల పరిధిలో నీటి పరీక్షలు జరిగాయి. కానీ రంగంపేట గ్రామంలో ఇటువంటి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు లేవు. రంగంపేటలోని రెండు సచివాలయాలలో ఇరువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను గతంలో ప్రభుత్వం నియమించింది. అప్పట్లో నాడు నేడు కు సంబంధించిన భవనాల తో పాటు ఇతర భవనాల నిర్మాణాలకు చెందిన విషయమై స్థానిక పంచాయతీరాజ్ ఏఈ కి సహాయంగా రెండవ సచివాలయానికి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను అప్పటి కలెక్టర్ డిప్యూటేషన్ పై నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మొదటి సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ గత సంవత్సరం దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు . దీంతో రంగంపేటలో నీటి శుద్ధి ప్లాంట్ల నుంచి మంచి నీటి పరీక్షలు నిర్వహించే నాధుడు లేకపోయాడు అంటూ ప్రజలు వాపోతున్నారు. పంచాయతీరాజ్ ఏఈ వద్ద ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను సచివాలయానికి పంపించివేయాలని స్థానిక పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు కోరినా, కలెక్టర్ ఉత్తర్వులు అంటూ ఏఈ మీనమేషాలు లెక్కిస్తున్నారు . ఈ విషయమై ఎంపీడీవో కి తెలిపిన చర్యలు శూన్యం . కలెక్టర్ ఈ విషయమే స్పందించి డిప్యూటేషన్ను రద్దు చేస్తూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని తిరిగి సచివాలయం కి పంపాలని నాయకులు కోరుతున్నారు. రంగంపేటలోని రెండు సచివాలయాలకు కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేకపోవడంతో పలు రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు వాపోతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించాలని సిబ్బంది కోరుతున్నారు.

## ప్రకృతి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది





**ఆదర్శ చైర్మన్ కనకరాజు**

**గంగవరం /గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 10:**ప్రకృతిని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కనకరాజు, సెక్రటరీ నాగమణి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధ రావు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు అటవీ ప్రాంతంలో గల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింగరమ్మ చింత ఆలయ ప్రాంగణంలో భక్తులు విచ్చలవిడిగా వదిలివేసిన ప్లాస్టిక్ వ్యర్ధాలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతి నాశనం అవుతుందని, ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఆలయం ప్రాంగణంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి భక్తులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చేపట్టిన సేవా కార్యక్రమం చాలా అభినందనీయమని కళాశాల డైరెక్టర్స్ హారిక, ప్రవళిక, పెద్ద సంతోష్ ,చిన్న సంతోష్ తదితరులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ సృజిని, అధ్యాపక బృందం నవీన్, దీప్తి ,దీపిక, భార్గవి ,పైడిరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంపచోడవరం లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహారాజ్**

**గంగవరం/ రంపచోడవరం ,పెన్ పవర్, ఆగస్టు 10:**రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఈనెల 11న రంపచోడవరం మండలం సిరిగిందల పాడు లో ఉచిత కంటి వైద్య శిబిరం , పరమ హంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహారాజ్ తెలిపారు. ఈ శిబిరం లో కంటి పరీక్షలు ఉచితం గా చేసి, అవసరమైన వారికి మందులు, కళ్ళ జోళ్లు, ఇవ్వనున్నట్లు స్వామీజీ తెలిపారు. అలాగే కంటి ఆపరేషన్లు (కాటరాక్ట్) అవసరమైన వారికి పరమ హంస యోగానంద నేత్రలయ వేమాగిరి, తరలించనున్నట్లు స్వామీజీ తెలిపారు. కంటి ఆపరేషన్లు నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెను. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగ పరచుకోవాలని స్వామీజి కోరారు. అలాగే సామాన్య రోగములు కూడా వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

## మంత్రి నిమ్మలను కలిసిన పాలకొల్లు సిఐ

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు- 10:**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును పాలకొల్లు పట్టణ సిఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన కె రజిని కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట పాలకొల్లు పట్టణ పోలీసు సిబ్బంది, నాయకులు ఉన్నారు.



## ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం

**కాట్రేనికోన పెన్ పవర్, ఆగష్టు 10** .స్థానిక మండలానికి చెందిన ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటలు నుండి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని క్లబ్ వ్యవస్థాపకులు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రి శనివారం తెలిపారు. కాట్రేనికోన మావుళ్లమ్మ గుడి దగ్గర లోని సుమేదా స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఉంటుందని, ఉచితంగా ఓపి చూసి, మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ సభ్యులు తెలిపారు. అమలాపురం కు చెందిన కార్పొరేట్ ఆసుపత్రి ల నుండి డాక్టర్స్ శిబిరం లో సేవలు అందించేందుకు రావడం జరుగుతుందని వారు తెలిపారు. మూడు వేలు రూపాయలు విలువ చేసే బి ఎం డి పరీక్ష ఉచితంగా చేయడం జరుగుతుందని వారు తెలిపారు

## ఎమ్మెల్యేగా నెహ్రూ గెలుపుతో భారీ అన్నదానం




**జగ్గంపేట(గోకవరం), పెన్ పవర్, ఆగస్టు 10 :** గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద శనివారం టిడిపి నాయకులు ఏగి సత్తిబాబు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణమ్మ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా గెలుపొందితే స్వామివారి దేవాలయంలో భారీ అన్నదానం నిర్వహిస్తానని ఏగి సత్తిబాబు (మెకానిక్) మొక్కుకోవడం జరిగింది. సుమారు 3000 మందికి పైగా అన్నదాన ప్రసాదం స్వీకరించినట్లు మెకానిక్ సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోట సత్యవతి, పెద సూరిబాబు దంపతులు, నాగులపల్లి నారాయణ కుమార్, మెకానిక్ సత్తిబాబు సంతోషి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డీఎస్సీ కోచింగ్ సెంటర్ పరిశీలించిన ఫౌండేషన్ చైర్మన్



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 10 :** స్థానిక గోకవరం రోడ్డులోగల కాపు కళ్యాణ మండపంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను శనివారం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి పరిశీలించారు. ఈసందర్భంగా కోచింగ్ తీసుకుంటున్న వారందరినీ పలకరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీ అందరి భవిష్యత్తు కోసం ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టారని మీరందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై టీచర్ పోస్టులు సాధించి ఎమ్మెల్యే నెహ్రూ, ఈ నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని చైర్మన్ మణి అన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి దర్శించుకున్న :: డీఎస్పీ కె.వెంకటరమణ



**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 10:** ర్యాలి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశ నలదిక్కుల నుండి కూడా భక్తులు తరలివస్తున్నారు. శనివారం కొత్తపేట సబ్ డివిజన్ డీఎస్పీ కె.వెంకటరమణ దంపతులు జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. కృష్ణ చైతన్య డీఎస్పీ కె. వెంకటరమణ దంపతులను దుస్వాలులతో సత్కరించి స్వామివారి చిత్రపటం, చరిత్ర కలిగిన పుస్తకంతో శేష వస్త్రం తో సత్కరించారు.